India Media Monitor

# Andhra Jyothi

## Education, Health, Agriculture is important

**Date: 19/12/2013 | Edition: Hyderabad | Page: 7 | Source: Bureau | Clip size (cm): W: 17 H: 9**

**Clip: 1 of 1**

# విద్య, వైద్యం, వ్యవసాయం ప్రధానం

**టై సదస్సును ప్రారంభించిన గవర్నర్ నరసింహన్**

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : ప్రజల జీవనప్రమాణాలు మరింత మెరుగుపడాలంటే విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను కొత్త పుంతలు తొక్కించే ఆవిష్కరణలు జరగాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలోని ఆర్థిక సర్వీసుల సంస్థలు ప్రధాన రంగాల్లో ఇన్నోవేషన్‌కు సహకారం అందించాలని ఆయన సూచించారు. టై ఎంటర్‌ప్రీన్యూర్స్ సదస్సు (టిస్) ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. వ్యవస్థలో లోపం ఉందని, ఇంజనీరింగ్ చదివిన వారు కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం చూస్తున్నారని ఆయన అన్నారు. దీనిపై అందరూ దృష్టి సారించాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులను పెట్టాల్సిందిగా పారిశ్రామికవేత్తలకు సలహా ఇస్తూ, ఆంధ్రప్రదేశ్ అన్ని అర్థాల్లోనూ ఇప్పుడు మోస్ట్ హాపెనింగ్ స్టేట్ అని నరసింహన్ వ్యాఖ్యానించారు. మోస్ట్ హాపెనింగ్ అనడం సాధారణమే అయినా అన్ని అర్థాల్లో అంటూ నొక్కి చెప్పడం వల్ల.. విభజన ఉద్యమాలను దృష్టిలో ఉంచుకుని ఆయన సర్వగర్భంగా ఈ వ్యాఖ్య చేసినట్లుగా భావిస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే టిస్ సదస్సులో వందల సంఖ్యలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పాల్గొంటున్నారు. ప్రారంభోత్సవ వేడుకల్లో అసెంబ్లీ స్పీకర్ ఎన్ మనోహర్, మంత్రి గీతారెడ్డి, పొన్నాల లక్ష్మయ్య పాల్గొన్నారు. తొలి రోజు కార్యక్రమంలో 1,200 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారని ప్రోగ్రెస్ సాఫ్ట్‌వేర్ వైస్ ప్రెసిడెంట్, సెంటర్ హెడ్ రమేష్ లోగనాథన్ తెలిపారు. స్టార్టప్ కంపెనీలకు అవసరమైన సమాచారం అందించడంతోపాటు ఫండింగ్‌కు సంబంధించి అనుసరించాల్సిన విధానాలపై నిపుణులు అవగాహన కల్పించారని చెప్పారు.



సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న గవర్నర్ నరసింహన్